# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి


హజారియా తండాలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు

- పేదలకు అండగా ఉన్న బీఆర్ఎస్‌ను గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ కరెంటు కష్టాలే..
- ప్రతిపక్ష పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- సంక్షేమ పథకాలపై చర్చ జరగాలి
- మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 1 : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పార్టీ మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని హజారియా తండా, వీఎస్ లక్ష్మీపురం, జంగిలికొండ, కేవులాతండా, రోటిబండ తండా గ్రామ పంచాయతీల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తండావాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శంకర్‌నాయక్ మాట్లాడుతూ ఎన్నికలు రాగానే తండాలకు అనేక పార్టీలు వస్తాయని, పేదలకు అండగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. 50 సంవత్సరాల పాలించిన కాంగ్రెస్ పార్టీ తండాలను ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతే తండాలు గ్రామ పంచాయతీలుగా చేసి అన్ని రకాలుగా అభివృద్ధి చేశారన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో కష్టపడి 24 గంటల కరెంట్‌ను ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి 3 గంటల విద్యుత్ చాలంటున్నాడని పేర్కొన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టే విధానాలు కాంగ్రెస్ పార్టీవన్నారు. ఆ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ కరెంట్ కష్టాలు రావడం ఖాయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పేదల కోసం అనేక పథకాలను సీఎం కేసీఆర్ తీసుకు వచ్చారన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఆలోచన చేసి అన్ని రకాల అభివృద్ధి చేసిన పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రియాంక, కేసన్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, నాయిని రంజిత్, తేళ్ల శ్రీను, అశోక్‌నాయక్, ఆవుల వెంకన్న, మందుల రఘు, నలమాస సుధాకర్, నర్సింగ్ వెంకన్న, షరీఫ్, రామచంద్రు, బాలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

గార్ల, నవంబర్ 1 : ఇల్లందులో జరిగే సీఎం కేసీఆర్ సభకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం తరలివెళ్లారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ గెలుపు కాంక్షిస్తూ పార్టీ శ్రేణులు జెండాలు, డప్పు వాయిద్యాలతో వెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, ఎంపీపీ శివాజీ చౌహాన్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేశ్, పానుగంటి రాధాకృష్ణ, సర్పంచ్ భూక్యా బుజ్జీ, బీఆర్ఎస్ నాయకులు ఎం భాస్కర్, కోట ఉత్తరయ్య, గాజుల గణేశ్ పాల్గొన్నారు.

## పోలీసుల కవాతు

కురవి(సీరోలు), నవంబర్ 1: ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని మరిపెడ సీఐ ఎల్ రాజు అన్నారు. బుధవారం సీరోలులో పోలీసు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీరోలు ఎస్సై ఎం రమాదేవి పాల్గొన్నారు.


సీరోలులో కవాతు చేస్తున్న పోలీసులు

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక


ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, పీఈటీలు

కురవి(సీరోలు), నవంబర్ 1: రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలకు సీరోలు మండలం చింతపల్లి, మోద్గులగూడెం ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎంలు బానోత్ శంకర్, సత్యనారాయణ వేర్వేరుగా తెలిపారు. ఎంపికైన విద్యార్థులను బుధవారం పాఠశాలలో అభినందించారు. గత నెల 29న మహబూబాబాద్‌లో జరిగిన జిల్లా స్థాయి అండర్-13 పోటీల్లో టీ అజయ్, బీ విక్రమ్, డీ మమత, మమత, ఎం దీపిక, డీ అక్షయ, బీ నిత్య ఎం నవ్య, రాసాల పల్లవి, వెంపటి పూజ ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 3న హైదరాబాద్ మియాపూర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పోటీలో పాల్గొంటారని తెలిపారు. పీఈటీలు కమల్ కిశోర్, పిల్లి కాశీనాథ్, విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# శంకర్ నాయక్ విజయం ఖాయం

### ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్

ఇనుగుర్తి, నవంబర్ 1 : మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ మూడో సారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్ అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. నియోజకవర్గానికి శంకర్ నాయక్ చేసిన సేవలు ఆయనను గెలిపిస్తుందన్నారు. గతంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్‌గా మురళీనాయక్ సతీమణి ఉమ చేసింది ఏమిలేదని విమర్శించారు. శంకర్ నాయక్‌కే మహబూబాబాద్‌ను అభివృద్ధి చేసిన విషయం ప్రజలకు తెలుసన్నారు.


మునిగలవీడులో ప్రచారం చేస్తున్న సీతామహాలక్ష్మి, బీఆర్ఎస్ కార్యకర్తలు


# అభివృద్ధి కోసం శంకర్‌నాయక్‌ను గెలిపించాలి

### పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

నెల్లికుదురు, నవంబర్ 1 : అభివృద్ధి కోసం శంకర్‌నాయక్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి కోరారు. మండలంలోని మునిగలవీడు, బంజర, శ్రీరామగిరి గ్రామాల్లో బుధవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్ రెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో శంకర్ నాయక్ చేసిన పనులను గుర్తించాలని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పల్లెల్లో ఇంతవరకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుని, పెద్దన్నలా సేవలు చేస్తున్న శంకర్ నాయక్‌ను మూడోసారి గెలిపించుకుందామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గడప సంక్షేమ ఫలాలను పొందిందన్నారు. మానుకోటలో గులాబీ జెండాను ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వీ శ్రీనివాస్, మునిగలవీడు సర్పంచ్ నవీన్‌రావు, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీరామగిరి సొసైటీ చైర్మన్ గుండా వెంకన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రామచంద్రు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భీముడు, యాసం రమేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

### కాంపల్లిలో ఇంటింటా ప్రచారం...

కురవి(సీరోలు) : సీరోలు మండలం కాంపల్లి గ్రామంలో రెడ్యానాయక్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పైరవీలు, పైసలకే పనులు అయ్యేవన్నారు. అన్నివర్గాల అభివృద్ధి, మరిన్ని సంక్షేమ పథకాల కోసం బీఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. నాయకులు పెద్ది వెంకన్న, గుండా బుచ్చిరెడ్డి, తోట రమేశ్, ఉప సర్పంచ్ చంద్రయ్య, కొత్తకొండ శ్రీను, కొల్లు నరేశ్, శ్రీపాల్, శేషు, శ్రీనివాస్ రెడ్డి, బోగ వెంకన్న పాల్గొన్నారు.


కురవి: కాంపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# క్రషర్‌మిల్లు పేలుళ్లతో పరేషాన్

- భయాందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు
- పంట నష్టపోతున్న రైతులు
- అధికారులకు ఫిర్యాదు

గూడూరు, నవంబర్ 1: మండలంలోని గాజులగట్టు గ్రామ సమీపంలోని క్రషర్‌మిల్లు పేలుళ్లతో పాటు పంటనష్టంతో పాటు, ప్రాణహాని ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని రైతులు వాపోయారు. మండలంలోని పొనుగోడు గ్రామ పరిధిలో ఓ క్రషర్ క్వారీ ఉంది, ఈ క్వారీ గాజులగట్టు గ్రామ పరిధికి ఆనుకుని ఉండడంతో అక్కడ రైతుల పొలంలోకి క్వారీలో బాంబు పేలుళ్ల వల్ల బండరాళ్లు, డస్ట్ వచ్చి తమ పొలాల్లో పడి దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా సోమ, మంగళవారం క్వారీలో సాయంత్రం పేలుళ్లకు రాళ్లు పొలాల్లో పడి పెద్ద గొయ్యిలు ఏర్పడ్డాయని, అదృష్టవశాత్తు తాము ప్రాణాలతో బయటపడ్డామన్నారు. అధికారులు బాంబు పేలుళ్లకు అనుమతి ఇవ్వకూడదని, క్వారీ యజమానులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈ విషయంపై బుధవారం సంబంధిత అధికారులకు రైతులు ఫిర్యాదు చేశారు.


పొలంలో రాయి పడి ఏర్పడిన గొయ్యి

### పంట నష్టంతో పాటు ప్రాణహాని..



ఏడు ఎకరాల భూమిని కౌలు చేసుకుంటున్నాను. రెండు రోజులుగా పక్కనే ఉన్న బోడ గుట్ట వద్ద బాంబులు పేలి పొలంలో పడ్డాయి. మొదటగా పిడుగు పడిందని అనుకున్నా.. క్వారీ పేలుళ్లతో పెద్ద బండరాళ్లు పొలంలో పడి గొయ్యిలు ఏర్పడుతున్నాయి. వ్యవసాయ బావి కూడా పేలుళ్ల ధాటికి దెబ్బతిన్నది. ఈ రాళ్లు మా పై పడితే చనిపోతాం. దయచేసి అధికారులు పట్టించుకుని మా పంటలతో పాటు ప్రాణాలను కాపాడాలి.

భూక్యా బాలు, కౌలు రైతు

## కేసీఆర్ వెంటే మేమంతా..

ఇనుగుర్తి, నవంబర్ 1 : సీఎం కేసీఆర్ వెంటే తామంతా ఉంటామని జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు దేవులపల్లి సునీల్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దివ్యాంగులకు సీఎం కేసీఆర్ నెలకు రూ.4,016 పింఛన్ ఇస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. ఆయన రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించి సీఎం కేసీఆర్ రుణం తీర్చుకుంటామన్నారు.

SVS GROUP OF INSTITUTIONS
HANAMKONDA, TS - 506 015.
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTU Hyderabad)
Phone No. 9391949237
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad)
TSICET 2023-24 SPOT ADMISSIONS
Applications are invited from the eligible candidates, who have not yet taken admission into M.B.A. Course, The Vacant Seats will be filled as per the guidelines given by The Convenor, TSICET-2023. Eligible candidates should attend the spot admission along with all relevant original certificates on 04/11/2023 at 10:30 AM.
Date: 01/11/2023
Sd/- Secretary